విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల చిరకాల కోరికలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ కాకాణి గోవర్ధన్ రెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం ఉదయం వెంకటాచలం మండల పరిధిలోని పులితీగలపాడు, కందలపాడు గ్రామాల్లో కనుపూరు మెయిన్ కెనాల్ పై సుమారు రూ. 60 లక్షలతో నిర్మించిన రెండు బ్రిడ్జిలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో శంకుస్థాపనలకు శిలాఫలకాలు వేశారని, తమ ప్రభుత్వం ప్రారంభోత్సవాలకు శిలాఫలకాలను ఆవిష్కరిస్తూ దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. పులితీగలపాడు, కందలపాడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు ప్రజలు ఈ బ్రిడ్జిలు నిర్మించాలని కోరారని, ఈ మేరకు అనతి కాలంలోనే ఈ బ్రిడ్జిల నిర్మాణాలను శాశ్వతప్రతిపాదికన పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చమన్నారు. ఎన్నో దశాబ్దాలుగా పులితీగలపాడు బ్రిడ్జి శిథిలావస్థకు చేరి రాకపోకలకు ప్రజలు అనేక ఇబ్బందులు పడే వారని, నేటితో ఆ ఇబ్బందులు పూర్తిగా తీరిపోయాయన్నారు. అలాగే రైతులకు సంబంధించి త్వరలోనే చుక్కల భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తూ వేల ఎకరాల భూములకు పట్టాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రైతుల ప్రయోజనాలే పరమావిధిగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలు కోరిన సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలవన రుల శాఖ సెంట్రల్ డివిజన్ డిఈ నాగరాజు, ఎంపీడీవో సుస్మిత, తహశీల్దార్ నాగరాజు, సర్పంచులు కడివేటి శివ, వల్లూరు లక్ష్మమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధు లు, అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరంలోని 52వ డివిజన్ రైల్వే వీధి, జాఫర్ సాహెబ్ కాలువ కట్ట, పెద్దతోట, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం72వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తు న్నామ న్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నిండు నూరేళ్ళు బాగుండాలని నగర నియోజకవర్గంలోని డివిజన్ లలో దాదాపు 4 వేలకు పైగా చీరలు, దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చిన కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలకు, అలాగే 200 మందికి పైగా రక్తదానం ఇచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, స్థానిక కార్పొరేటర్ షేక్ అస్మ, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి..

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు పిలుపుమేరకు, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు,11 వ క్లస్టర్ ఇంచార్జ్ మరియు నెల్లూరు పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ లిజలదంకి.సుధాకర్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉప్పుటూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించి ప్రజాభిప్రాయం సేకరించారు. ఈ కార్యక్రమంలో రాపూర్ పెంచలయ్య, రాపూర్ వెంకట కృష్ణయ్య, అచ్చి రామయ్య, 36 డివిజన్ ఇంచార్జ్ షేక్ అబ్దుల్ రసూల్, రాపూర్ రవీంద్ర, గిరి వెంకటరమణయ్య, రాపూర్ శివయ్య, రాపూర్ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ చెంచురత్నం పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమలకు రుణాలు ఇచ్చేందుకు సహకార బ్యాంకులను అనుమతించారా?

పార్లమెంట్లో ప్రశ్నించిన ఎంపీ ఆదాల

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సహకార బ్యాంకులను అనుమతించిందా ?అని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గురువారం పార్లమెంట్లో ప్రశ్నించారు. అలా అయితే ఏ మేరకు ఈ పరిశ్రమలకు రుణాలు అందజేశారో తెలపాల్సిందిగా కూడా కోరారు. కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ దీనికి రాతపూర్వకంగా సమాధానం ఇస్తూ వాణిజ్య బ్యాంకులతో పాటు సహకార బ్యాంకులకు కూడా ఈ అనుమతి ఉందని తెలిపారు. అయితే ఏ మేరకు రుణాలు ఇచ్చారనే వివరాలను నిర్వహించడం లేదని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: యువత చదువుకున్న చదువులకు తగ్గ ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందుల తో సతమతమౌతున్న నిరుద్యోగులు కలిసివచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నెల్లూరు జిల్లాలోని కోవూరు లోని వై.కె.ఆర్. కె ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, నిరుద్యోగ యువతీ యువకుల కు, ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సి.పి. లక్ష్మీప్రసూన తెలియజేశారు. ఇంటర్ మీడియట్ లేక డిగ్రీ పూర్తి చేసుకొన్న యువతకు స్కిల్ హబ్ ద్వార ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ లో భాగంగా " డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ " గా మూడు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి , పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి " ఇన్ టెల్ ఐ.టి సొల్యూషన్స్ " చెన్నై లో ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. అర్హులైన యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ క్రింద నెంబర్ కు 81423 22166 , 63015 29271 ఫోన్ ద్వార సమాచారం పొందాలని పేర్కొన్నారు.

అక్రమ గ్యాస్ వినియోగదారులపై దాడి

విశాలాంధ్ర-ముత్తుకూరు: గృహ సంబంధమైన గ్యాస్ సిలిండర్లను వాణిజ్యపరంగా వినియోగిస్తున్న సిటీ ప్యాలెస్ హెూటల్ పై గురువారం విజిలెన్స్ దాడులు నిర్వహించింది. ముత్తుకూరు మండల కేంద్రంలో గృహ వినియోగ సిలిండర్లను బుక్ చేసుకున్న వారికి కాకుండా గ్యాస్ సిలిండర్లను అధిగదారులకు వాణిజ్య పరంగా ఆటోల డ్రైవర్లు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని సివిల్ సప్లై డిటి జగదీష్ కు వినియోగదారులు సమాచారం అందించడంతో ఆయన ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికగా ఉన్న సిటీ ప్యాలెస్ హెూటల్ లో గృహ సంబంధమైన గ్యాస్ సిలిండర్లు ఏడు ఉండగా వాటిని సీజ్ చేసి తన వెంట తీసుకొని వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు గ్యాస్ వినియోగదారులు తమకు గ్యాస్ సక్రమంగా సరఫరా చేయడం లేదని ఫిర్యాదు లు చేయడంతో తాము ఆకస్మిక తాడు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టుబడిన సిలిండర్లను జాయింట్ కలెక్టర్ కోర్టులో ప్రవేశపెడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ఆకలి వలసలో టీడీపీ ఇ దేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించిందని రాపూరు మండల క్లస్ట ర్ 3 ఇంఛార్జి మరియు తిరు పతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపోడి రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొండ్ల పోడి మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, వెంకటగిరి నియోజకవర్గ టిడిపిఇంచార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆదేశా నుసారం ఇదేమి ఖర్మ మన రా ష్ట్రానికి కార్యక్రమాన్ని గురు వారం నిర్వహి ంచామన్నారు. .గ్రామంలో పర్యటిస్తూ,ఇంటి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, గ్రామ ప్రజలు, మహిళలు సమస్యలు తెలు సు కొని వైస్సార్సీపీ ప్రభుత్వంపై గల అభిప్రాయాలను ప్రజల వద్ద నుండి సెకరించడం జరిగింద నితెలియజెసా రు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ్లపూడి శివారెడ్డి, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, ఐటిడిపి చిటిదల రంగా రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకచర్ల వేమయ్య సీనియర్ నాయకులుఎద్దుల బంగారయ్య, కరిపం కృష్ణయ్య తెలుగు యువత గుండవోలు నాగరాజు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తును మార్చిన విధాతే వైస్ జగన్

- మత్స్య కార నేత

విశాలాంధ్ర-కోవూరు: ప్రజా శ్రేయస్సు కోసం యువనేత ఏపీసీం జగన్ మోహనరెడ్డి చేస్తున్న కృషి ఎనలేనిదని తీర ప్రాంతమత్స్య కార, వైసీపీ నేత ఆవుల వాసు అన్నారు. నిన్న జరిగిన వైస్ జగన్ జన్మదిన దిన వేడుకలు ను రాష్ట్రంలో ఇంత వరకు ఏ ముఖ్య మంత్రికి పెద్ద ఎత్తున వేడుకలు జరగలేదని వాసు అన్నారు. ప్రతి నిత్యం ప్రజా సంక్షేమ ము కొరకు పనిచేసి తన దైనసైలిలో రాష్ట్ర మును అన్ని రంగాలలో అభి వృద్ధి పథ%శీ% లో నడి పిస్తున్న ఏపీసీం జగన్ మోహనరెడ్డికి జన్మదిన వేడుకలను జరపడం ఎంతో హర్షించ దగ్గ విషయం అని అన్నారు. ఎలాంటి అవినీతి కి స్థానం లేకుండా పరిపాలిస్తున్న సీఎంకు మత్స్య కారులు తరపున తాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వాసు అన్నారు. కోవూరు నియోజకవర్గం లో అభి వృద్ధి ప్రదాత గా పేరు తెచ్చుకొని అహర్నిశలు పనిచేస్తున్న మాజీ మంత్రి కోవూరు ఎమ్మెల్యే శాశ్వతఎమ్మెల్యే గా కొనసాగాలని కోరుకొంటు న్నానని వాసు అన్నారు. ప్రసన్న తండ్రి ట్రస్టు ద్వారా వేలాది మందికి అండగా నిలిచిన ప్రసన్న కుమార్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. వాన ఎనక. ఎండ ఎనక ను లెక్క చెయ్యకుండా గడప గడప కార్యక్రమం ను నడిపిస్తున్న ఎమ్మెల్యే కు హర్షం వ్యక్తం చేసారు.

ఘనంగా గణితశాస్త్ర వేత్త దినోత్సవం

విశాలాంధ్ర-సీతారాంపురం: సీతారాంపురం ఆదర్శ పాఠశాలలో గురువారం నాడు ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్కేఎం రెహమాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు . అనంతరం గణిత ఉపాధ్యా యులు ఎస్కే మస్తాన్ విజయ్ యాదవ్ ఎర్రబాబు విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కలిగిరి: మండల కేంద్రమైన కలిగిరిలో ఎపి మోడల్ స్కూల్ లో డిసెంబర్ 22 వతేది జాతీయ గణత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజనా జన్మదిన పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణిత దినోత్సవ ప్రాముఖ్యత,మరియు రామా నుజ జీవిత విశేషాలు తెలియజేశారు.విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు,క్విజ్, వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించి పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అంద జే శారు. ఈ కార్యక్రమంలోఎపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఆదర్శం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ ఆదర్శం అని నెల్లూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం బుజ బుజ నెల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రములో మెలుకలు తెలుసుకొని సమాజానికి అనుగుణంగా నూతన సిద్ధాంతాలను రూపొందించిన రామానుజం చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు. దేశ అభివృద్ధికి శాస్త్ర అభివృద్ధికి లెక్కలే మూలమన్న అవసరాన్ని గుర్తించి అందుకు అనుకూలంగా సిద్ధాం తాలను రూపొందించిన రామానుజాన్ని విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈసందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో సెట్నల్ సీఈఓ పుల్లయ్య, పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, సెట్నెల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ యం జకీరా ఖనం, అచ్యుత మణి, నెల్లూరు డివిజన్ పీఎంపీ నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని జెమ్స్ ఇంగ్లీష్ మిడియం పాఠశాలలో గురువారం గణిత దినోత్సవం వేడు కలు ఘనంగా నిర్వహిం చామని, ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా రాపూ రు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నా గ మల్లేశ్వరరావు పాల్గొన్నా రని జెమ్స్ పాఠశా ల కరస్పాండెంట్ బులగా కుల మునీంద్రా రెడ్డితెలి యజెసారు.ఈ సందర్భంగా మునీంద్రా రెడ్డి మాట్లాడుతు గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో పలు కార్యక్రమాలు విద్యార్దులు చె నిర్వహించారు. విద్యార్దుల తల్లిదం డ్రులుకూడ పాల్గొన్నారని తెలి యజెసారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ నాగ మ ల్లేశ్వరావు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక విద్యార్థు లేనని, విద్యే కాకుండా అన్ని రంగాలు ఆటలు, వక్తృత్వ పోటీలు, సం స్కృతిక కార్యక్రమాలు, పాఠశా లలోనే ,విద్యార్థులను తీర్చిదిద్దు తున్నారని,ఉపాద్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాటు పడుతున్నారని, అందరికి అభినందనలు తెలి యజెసారు. విద్యార్థు లు చాలా చక్కగా గణిత ప్రాజె క్టులను ప్రదర్శించారు. విద్యనే కాకుం డా, విద్యార్థులు అన్ని విధాల నైపుణ్యత పొందేందుకు, విద్యార్దుల అభివృద్ధికి ఇటువం టి కార్యక్రమాలను చేపడుతున్న జెమ్స్ స్కూల్ యాజమాన్యా నికి ఉపాధ్యాయులకు విద్యా ర్థుల తల్లిదండ్రులు అభినంద నలు తెలిపారు. పాఠశా లలో ఏర్పాటుచేసిన నృత్య పోటీలు హాస్య నాటికలు అల రించాయి. గణిత దినోత్సవాన్ని పురస్క రించుకొని ఏర్పాటు చే సిన వకృత్వ పోటీలు వ్యాసర చన పోటీలు విద్యార్థు లకు నిర్వ హించారు. గెలుపొందిన వారికి సాయంత్రం ఏర్పాటుచేసిన కార్య క్రమంలో బహుమతులు ప్రదానం చేశామని పాఠ శాల కరస్పాండెంట్ మునేద్రా రెడ్డీతెలియ జెసారు.ఈ కార్యక్ర మంలో గిలకపాడు సర్పంచ్ కేతా అమర్నాథ్ రెడ్డి,ఫౌండర్ జనార్ధన్ రెడ్డి, ప్రధానోపాధ్యా యులు అఖిద్, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -సీతారాంపురం: సీతారాంపురం ఆదర్శ పాఠశాలలో గురువారం నాడు ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్కేఎం రెహమాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు అనంతరం గణిత ఉపాధ్యాయులు ఎస్కే మస్తాన్, విజయ్ యాదవ్ ఎర్రబాబు, విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఎ ఎస్ పేట మండలంలో పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కావలి ఎడవల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎమ్ ఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు గణిత నమూనాల ప్రదర్శన ముగ్గుల పోటీలు క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్ ము ప్పూరి ధనమ్మ, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నారే శ్రీనివాసులు పాఠశాల కో అప్టేట్ నెంబర్ ఏలూరు మల్యాద్రి నాయుడు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులు దేవరాజు సిఆర్పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం ను ఘనంగా సన్మానించారు. ఏఎస్పేట ఉన్నత పాఠశాలలో ఏఎస్పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో హెచ్ఎం అబ్దుల్ హమీద్, ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు పాటల పోటీలు క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ నేటి తరాలకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర మర్రిపాడు: మర్రిపాడు మండలం నందవరం గ్రామం నందు ఆదర్శ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ కరిమద్దెల నరసింహారెడ్డి విద్యార్థులకు గణిత శాస్త్రం పట్ల అవగాహన కల్పిస్తూ శ్రీనివాస రామానుజన్ జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయ కమని పేర్కొంటూ విద్యార్థులకు పరీక్షలకు గణిత శాస్త్రంలో ఆత్మవిశ్వాసంతో ప్రిపేర్ అయ్యేందుకు మోటివేషన్ సెషన్ నిర్వహించా రని గణిత ఉపాధ్యాయుడు సరస శ్రీనివాస కుమార్ తెలియ జేశారు. గణితపాటలు పాడుతూ విద్యార్థులు తయారుచేసిన గణిత మోడల్స్ ను ప్రదర్శించారు.ఆటలు, పాటలు పోటీలు, చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ శారద కుమారి, గణిత ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా విద్యార్థులు నిర్వహించారు.

కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట

విశాలాంధ్ర-ఆత్మకూరు : పవన్ కళ్యాణ్ను ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంక ల్పం తో, ప్రజల ఆశీర్వాదంతో కొనసా గుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం గురువారం 40వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సి పల్ పరిధిలోని యాదవ వీధి, మేదర వీధి, బస్టాండ్ సెంటర్ ప్రాంతాలలో పర్యటించి ప్రతి ఇంటికి జనసేన పార్టీ కరపత్రాలను పంచుతూ, జనసేన సిద్ధాంతాలను తెలియజేస్తూ పవనన్న ప్రజాబాట సాగు తుంది. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను తెలుసుకొని జనసేన పార్టీ తరఫున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ముఖ్యం గా డ్రైనేజీ సౌకర్యం,వీధి దీపాల వంటి కనీస సౌకర్యా లకు కూడా నోచుకోలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో,ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర, సురేంద్ర, నాగరాజు, భాను, తిరుమల, మదన్, వెంకటేష్, హజరత్, పాల్గొన్నారు.

పెన్షన్ ల వెరిఫికేషన్ లో పారదర్శకత చూపాలి: ఎంపీడీఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు : పెన్షన్ ల వెరిఫికేషన్ లో పారదర్శకత చూపాలనీ ఆత్మకూరు ఎంపీడీఓ సి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన కార్యాల యం లో ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో 4850 పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని. వాటిలో 137 మందికి వివిధ కారణాల వల్ల అనర్హుల కింద నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, సంబంధించిన వెల్ఫేర్ సహాయకులు ఖచ్చితమైన ఆధారాలు చూసి వారు అర్హులో కాదో సరి అయిన ఆధారాలతో సమాచారాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచిం చారు. ఈ సమావేశం అందరూ వెల్ఫేర్ సహాయకులు పాల్గొన్నారు.

వీధిలైట్లు మరమ్మతులు చేయించిన సర్పంచ్

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలోని లింగపాలెం పంచాయతీలో ని లింగపాలెం మరియు రోళ్లపాడు గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మతులకు గురికావటంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో స్పందించిన సర్పంచ్ పారాబత్తిన కొండమ్మ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పారాబత్తిన కొండమ్మ మాట్లాడుతూ వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ సిబ్బంది ని కోరారు. సకాలంలో స్పందించి వీధిలైట్లు వెలిగేలా చూసిన పంచాయితీ సర్పంచ్ పారాబత్తిన కొండమ్మను ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు, జె ఎల్ ఎం. అల్లా బాషా,గ్రీన్ అంబాసిడర్స్ ఓరుపల్లి యేసు,తానికొండ మాలకొండయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

ఘనంగా శ్రీనివాసరామానుజన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని వినాయక జూనియర్ కళా శాలలో గురువారం గణిత శా స్త్ర పితామహుడు శ్రీనివాస రా మానుజన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారని ప్రిన్స్ పాల్ పవన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదివి ఒక ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పలు విషయల ను ఆయన విద్యార్థుల నుద్దే శించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై పవన్ కుమార్ రెడ్డి అదేవిధంగా లెక్చరర్స్ ,విద్యార్థిని, విద్యార్థు లు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, బత్తులపల్లి పంచాయతీ పరిధిలోని భోగ సముద్రం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి గడప లోనూ మంత్రికి మంగళ హారతులతో స్థానిక ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అధికా రులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కలిసి ప్రతి ఇంటికి మంత్రి వెళ్లి వారు పొందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ట్యాబుల పంపిణీ

విశాలాంధ్ర -ఉదయగిరి: స్థానిక ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కుటుంబాన్ని ఆదుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావులు సామ్రా జ్యం, బిట్టు ఎంపిటిసి షేక్ పెద్ద మస్తానీ ఎంపీడీవో పి ఐజాక్ , ప్రవీణ్ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, జిల్లా భక్తుడు చైర్మన్ కదాల్సి ఎస్థాని, పాఠశాల వెంచర్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేర్ గోస్ బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసభకు తరలిన ఏబివిపి నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు : కర్నూలు వేదికగా 23, 24, 25 వ తేదీల్లో జరగబోతున్న ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభలకు ఆత్మకూరు ఏబీవీపీ నాయకులు ,విద్యార్థులు గురువారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కర్నూల్ లో జరగబోతున్న మూడు రోజులు పాటు రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది మంది కార్యకర్తలు పాల్గొంటారని, రాష్ట్ర స్థితి, విద్యారంగ స్థితి పై చర్చ జరుగుతుందని, రాబోయే కార్యక్రమాలు గురించి చర్చ జరుగుతుందని అన్నారు. ఈ మహా సభలకు అఖిల భారత స్థాయి పెద్దలు రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి పెద్ద లందరూ పాల్గొంటారు అని అంగరంగ వైభవంగా జరగ బోతున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి వేణు, హాస్టల్ కన్వీనర్ భరత్, విద్యార్థి నాయకులు సందీప్, చిరు మహాదేవ్, నరసింహ, తదితర విద్యార్థి నాయకులు, విద్యార్థులు తరలి వెళ్లారు.

23వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..'

విశాలాంధ్ర-ఆత్మకూరు : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలతో మాట్లాడి జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలన పట్ల అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకున్నారు. టీడీపీ పోరాటలకు ప్రజలు అండగా నిలవాలని 9261292612 నెంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్, రూరల్ అధ్యక్షులు తుమ్మల చంద్రరెడ్డి, సుంకర పెంచల చౌదరి, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ వార్డు కౌన్సిలర్ పద్మావతమ్మ, శ్రీకాంత్ నారాయణ, సీ తిరుపతినాయుడు, సీ వెంకటేశ్వర్లునాయుడు, ఎంసురేష్, వెంకటయ్య, దాసరి మధు, రమణయ్య, సునీల్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో విద్యను అభివృద్ధి చేసింది మేమే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతారాంపురం: ఉదయగిరి నియోజకవర్గంలో విద్యను అభివృద్ధి చేసింది మేకపాటి సోదరులే నని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు సీతారామపురం ఆదర్శ పాఠశాలలో జరిగిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు . మండలంలో 8వ తరగతి చదువుతున్న 286 మంది విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో ఐదు మోడల్ స్కూలు ఐదు కస్తూర్బా గాంధీ కళాశాలలు ఇంజనీరింగ్ కాలేజ్ డిగ్రీ కాలేజ్ నవోదయ స్కూల్ గురుకుల స్కూల్ ఇలా ఎన్నో విద్యాసంస్థలను ఉదయగిరి నియోజకవర్గం నలుమూలలకు వచ్చేలా చేసిన ఘనత మేకపాటి సోదరులకు దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం 200 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని అగ్రికల్చర్ కాలేజీకి ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి అందజేశామని త్వరలోనే అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉదయగిరి ప్రాంతంలో పురుడు పోసుకుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యం రెండు కళ్ళుగా ముందుకు పోతున్నారని తెలిపారు . పేద ఇంటి బిడ్డ ఉద్యోగస్తుడైతేనే ఆ కుటుంబం బాగుపడుతుందని జగన్మోహన్ రెడ్డి నమ్మకమని దీనికోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టేందుకైనా ఆయన సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నాడు నేడు పథకం ప్రవేశపెట్టి పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని గోరుముద్ద పథకం ద్వారా ప్రతిరోజు నాణ్యవంతమైన భోజనం ప్రతి ఒక్క పేద విద్యార్థులకు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు రాబోతున్నాయని డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారని తెలిపారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఉద్యోగం కావాలంటే కార్పొరేట్ లోనే చదవాలన్న ఒకప్పటి మాటను చెరిపేసి ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి బిడ్డ రాబోయే రోజుల్లో కలెక్టర్లు గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధిస్తున్నారు అన్న మాటను నిజం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. సీతారాంపురం ఆదర్శ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని ఇక్కడ విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తున్నారని ప్రిన్సిపల్ ఎస్కేయం రెహమాన్ ను కొనియాడారు. ఈ పాఠశాలను చూస్తుంటే నెల్లూరులో కార్పొరేట్ పాఠశాలలకు తలదన్నేలా ఉందని ఇక్కడ చెట్లు ఆహ్లాదవంతమైన వాతావరణం తనకు నచ్చిందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు నాట్య ప్రదర్శన ద్వారా పలువురిని ఆకట్టుకున్నారు నాట్య ప్రదర్శనను ఇంత అందంగా ప్రదర్శించేలా చేసిన కళ్యాణి మేడం ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్, ఇతర ప్రధానోపాధ్యాయులు మండల వైసీపీ నాయకులు సిహెచ్ దుర్గయ్య, ఆర్ తిరుపతయ్య, మునగల రామచంద్రారెడ్డి, సగునాలపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మాబయ్య, పి ఓబులేసు బ్రహ్మయ్య, రమణారెడ్డి, రామచంద్రయ్య, రామ్మోహన్ రెడ్డి, జయపాల్ పాల్గొన్నారు.

సేవా సుప్రీం అవుట్సోర్సింగ్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఏవో కివిద్యార్థి వినతి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో సెక్యూరిటీ గార్డ్స్ స్కావెంజర్స్ గా సేవా సుప్రీమ్ అనే ఔట్సోర్సింగ్ సంస్థ ద్వారా పనిచేస్తున్న కార్మికులకు తీవ్రమైన అన్యాయం ఆ సంస్థ యాజమాన్యం చేస్తుందని దీనిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి లీలామోహన్ ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 185 గురుకులాల్లో 2595 మంది కార్మికుల పని చేస్తున్నారని వీరికి 13000 గవర్నమెంట్ చెల్లిస్తుండగా కార్మికులకు 7000 మాత్రమే ఇస్తున్నారని అదేవిధంగా సూపర్వైజర్స్ కు 15000 ప్రభుత్వం ఇస్తుండగా మీరు 9000 మాత్రమే ఇస్తున్నారని మిగతా డబ్బులు ఏమవుతున్నాయో అర్థం కావడం లేదని కార్మికులు ప్రశ్నించిన అడిగిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తీసేస్తున్నారని ఇది ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఇంతవరకు ఒక్క కార్మికునికి కూడా పిఎఫ్ చెల్లించడం లేదని ప్రభుత్వం ఇస్తున్న దానికి ఈ సేవా సుబ్రహ్మణ్య సమస్త కార్మికులకు ఇస్తున్న దానికి మధ్యలో 6000 రూపాయలు తేడా ఉందని ఈ డబ్బులు ఏమవుతున్నాయో కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న కార్మికులకు గత మూడు సంవత్సరాల నుంచి పని చేస్తున్న కాలానికి రావలసిన బకాయిలను ఇప్పటికైనా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డిసిఒ ఆఫీస్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు ఆ సమస్త పై దర్యాప్తు చేసి దాని గుర్తింపు రద్దుచేసి ఈ కార్మికులందరిని ఆప్కాస్ లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కె.సంజయ్ హరీష్ యాదవ్ చరణ్ గౌడ్ రాము శ్రీను పాల్గొన్నారు.

ప్రకటనల పన్నులు సకాలంలో చెల్లించండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నగర పాలక సంస్థ పరిధిలో వాణిజ్య ప్రకటనల ప్రదర్శనకు చెల్లిం చాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహ కరించాలని యాడ్ ఏజెన్సీ నిర్వాహకులను కమిషనర్ హరిత సూచించారు. కార్యాల యంలోని కమిషనర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది, యాడ్ ఏజెన్సీ నిర్వాహ కులతో కమిషనర్ సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాడ్ ఏజెన్సీలకు డిస్ప్లే, డివైస్ ఫీజ్ గురించి వివరించి, ప్రకటనల నిర్వాహకులకు ఉన్న సమస్యలను కమిషనర్ అడిగి తెలుసు కున్నారు. యాడ్ ఏజెన్సీ నిర్వాహకులకు ఉన్న అభ్యంతరాలను రాతపూర్వకంగా సమర్పించాలని, పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. యాడ్ ఏజెన్సీల పన్నుల బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. వాణిజ్య ప్రకటనల ప్రదర్శనలకు నగర పాలక సంస్థ సూచించిన మార్గదర్శకాలను యాడ్ ఏజెన్సీలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. భారీ హోర్డింగ్స్ ఏర్పాటులో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రకటనలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో వివిధ యాడ్ ఏజెన్సీల నిర్వాహకులు, నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బద్దివోలు వెంకన్నపాలెం రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం బద్దివోలు వెంకన్నపాలెం రోడ్డు కు మోక్షం ఎప్పుడు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత కొంత కాలంగా ఈ రోడ్డు మార్గంలో ప్రయాణం చేయాలంటే నరకం కనిపిస్తోందంటూ వాహన చోదకులు ఆరోపణలు చేస్తున్నారు .ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు పాదాచార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని వాపోతున్నారు. గుంటల్లో వర్షపునీరు నిలిచి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆరోపిస్తున్నారు .రోడ్డు పొడవునా గుంట మిట్ట గుంతల మయంగా మారిందంటూ విమర్శలు చేస్తున్నారు. నిత్యం భారీ వాహనాలు తిరిగి ఈ మార్గం గుండా గుంతలు ఏర్పడడంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయంటూ పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఐదు గ్రామాలకు వెళ్లే ఈ రోడ్డు అధ్వానంగా దర్శనమిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడంటూ విమర్శలు చేస్తున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మండలం లో అక్కంపేట వీరంపల్లి అధ్వాన్నంగా వుండడంతో తాత్కాలికంగా మరమ్మతులు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా బద్దివోలు రోడ్డును కూడా మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరు తున్నారు. బద్దివోలు రోడ్డు ప్రారంభం నుండి కట్టుపల్లి వరకు అడుగడుగున గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి బద్దివోలు రోడ్డు కు మోక్షం కలిగించాలని పలువురు కోరుతున్నారు.

రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని సాధించిన కోవూరు పంచాయతీ

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విద్యుత్ పొదుపు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణ అంశంలో భాగంగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని సాధించిన కోవూరు మండలం, పడుగుపాడు గ్రామ పంచాయతీని కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు అభినందించారు. పొదుపు ప్రత్యామ్నాయ వనరుల సమీకరణలో భాగంగా పడుగుపాడు పంచాయతీ సచివాలయంలో సోలార్ వ్యవస్థతో పాటు బ్యాటరీ ఆటోను, సోలాట్ లైట్ల ను ఏర్పాటు చేయడం వలన రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపిక కాబడి ఈ నెల 20వ తేదీన విద్యుత్ శాఖ వారు విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇంచార్జి డి.పి.ఓ చిరంజీవి, పడుగుపాడు గ్రామ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎనర్జీ అసిస్టెంట్ లతో కలసి అవార్డును అందుకున్నారు. విజయవాడలో అవార్డు స్వీకరించిన ఇంచార్జి డిపిఓ చిరంజీవి, పడుగుపాడు గ్రామ ఉప సర్పంచ్ ఎస్. కె. అహ్మద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి లతో కలసి గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ చక్రధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిపిఓ చిరంజీవి ని, పడుగుపాడు గ్రామ ఉప సర్పంచ్ ఎస్. కె. అహ్మద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేసే దిశగా జరుగుతున్న పరిణా మంలో భాగంగా ఉలవపాడు ప్రభుత్వ పాఠశా లలో ఏర్పాటుచేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి కందుకూరు శాసన సభ్యులు మాను కొండ మహేందర్ రెడ్డి హాజరై విద్యార్థు లకు ట్యాబ్‌లు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాభి వృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తూ విద్యారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అలాంటి గొప్ప ఆశయానికి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.

టీడీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ రాష్ట్రానికి..'

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: వైసిపి ప్రభుత్వం లో చితికిపోతున్న వ్యాపారస్తుల పరిస్థితిని వివరిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేంఖర్మ ఈ రాష్ట్రంలో వ్యాపా రస్తులకి' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ పిఎల్‌రావు, రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య, తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా, జోన్ 4 కో-ఆర్డినేటర్ ఈదర వెంకట పూర్ణాచంద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్ రావులి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు దర్శి హరికృష్ణ,నెల్లూరు సిటీ అధ్యక్షులు గుణపాటికృష్ణ తేజ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విద్యారంగానికి పెద్ద పీట: మేయర్

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేసి పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 28వ డివిజన్ పొదలకూరు రోడ్డులోని జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 8వ తరగతి విద్యార్థినివిద్యార్థులకు అందిస్తున్న బైజూస్ ప్రీలోడెడ్ ట్యాబులను వైసిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వైసిపి నగర అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్లు లతో కలిసి గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదుల్లో చెప్పే పాఠాలను ఇళ్ళకు వెళ్లాక కూడా పిల్లలు మరింత క్షుణ్ణంగా, సులభంగా నేర్చుకోడానికి సిబియస్ఈ సిలబస్ ఆధారంగా యాప్ లో పాఠ్యాంశాలు రూపకల్పన చేసారని పేర్కొన్నారు. ఇంటివద్ద ఇంటర్నెట్ సౌకర్యం లేని విద్యార్థులకు ఆఫ్ లైన్ లో అందుబాటులో ఉండేలా 8, 9 తరగతుల కంటెంట్ మెమరి కార్డు ద్వారా ట్యాబ్ లోనే ప్రీలోడెడ్ గా ఉంటుందని తెలిపారు. ఈ నూతన టెక్నాలజీ ద్వారా ట్యాబ్ లో సెక్యూర్ సాఫ్టువేర్ పొందుపరిచారని దీని ద్వారా పాఠాలు బోధనకు సంబంధించిన అంశాలు మాత్రమే విద్యార్థులు చూస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులలో సమానత్వం తీసుకురావడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచ నలు ఎంతగానో దోహదపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మిద్దె మురళీకృష్ణ యాదవ్, 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్కా అహల్య, 28వ డివిజన్ ఇంచార్జ్ చెక్కా సాయి సునీల్, 33వ డివిజన్ ఇంచార్జ్ కరణం హజారత్ నాయుడు, కో-ఆప్షన్ సభ్యులు షైక్ వహీదా, ఎంఇవో తిరుపాలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి :ఎంపీపీ

విశాలాంధ్ర -మర్రిపాడు: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత గా పని చేయాలని ఎంపీపీ గంగవరపు లక్ష్మి దేవి అన్నారు. గురువారం మర్రిపాడు మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లక్ష్మిదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో త్రాగునీరు, ఉపాధిహామీ పథకం, విద్యా, వైద్యం, పారిశుధ్యం వివిధ అంశాలపై పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మి దేవి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో పలు సమస్యలు గురించి ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.గ్రామీణ స్థాయి లో ప్రధాన సమస్యలను అధికారులు గుర్తించి ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఎంపీపీ సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ నాగమణి, తహసీల్దార్ హేమంత్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, కో ఆప్షన్ సభ్యులు,సర్పంచ్, ఎంపీటీసీ పాల్గొన్నారు.

విఎస్‌యూలో స్త్రీలకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యా లయంలో ఉమెన్స్ సెల్, రోటరీ క్లబ్ శక్తి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఉపకుల పతి ఆచార్య జి యం సుందరవల్లి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. విశిష్ట అతిథి డాక్టర్ హరిత విచ్చేసి క్యాన్సర్ పై ఉన్న అపోహలపై సూచనలు సందేహాలు ఇచ్చారు. అసలు క్యాన్సర్ అంటే ఏమిటి? క్యాన్సరుకు గల కారణాలు ఏమిటి? క్యాన్సర్ ఎందువల్ల వస్తుంది ? అన్న విషయాలు వివరించారు. ఎన్ని రకాల క్యాన్సర్లు ఉన్నాయి? వాటిలో ఎక్కువగా ప్రభావం చూపేవి ఏవి? సహజంగా మగవారిలో సిగరెట్ ఆల్కహాల్ వల్ల పలు రకాల క్యాన్సర్స్ వస్తాయని పేర్కొన్నారు. వాటిలో ముఖ్యంగా లంగ్, పంక్రి అటిక్ క్యాన్సర్ ఈసో ఫ్యాకల్ (పేగు క్యాన్సర్) నాసోఫానిక్స్ క్యాన్సర్ మొదలైనవి వస్తాయని చెప్పారు. ఆడవారిలో బ్రెస్ట్ క్యాన్సర్ సర్వికల్ క్యాన్సర్ కోలన్ క్యాన్సర్ ఎక్కువగా వస్తాయని చెప్పారు. ఇంట్లో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే 40 సంవత్సరాలు దాటిన స్త్రీలు కచ్చితంగా పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అంతే కాకుండా స్త్రీలలో ముఖ్యంగా 20 నుండి 25 సంవత్సరాలు దాటిన తర్వాత వక్షోజాలలో ఏదైనా తేడాగా ఉన్నప్పుడు పరీక్షలు చేయించుకోవాలన్నారు. 30 నుండి 45 సంవత్సరాలు మధ్యన ఉన్న స్త్రీలు కూడా ఎప్పటికప్పుడు స్వయ పరిశీలన (సెల్ఫ్ ఎగ్జామినేషన్) చేసుకోవాలన్నారు. ఆడపిల్లల్లో 9 నుండి 26 వయస్సులో ఉన్నవారు కచ్చితంగా సర్వికల్ వ్యాక్సినేషన్ వేయించు కోవాలన్నారు. పూర్వకాలంలో అటువంటి వ్యాక్సిన్లు లేక ఎంతో మంది స్త్రీలకి సర్వికల్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లాంటివి వచ్చాయని ఇటువంటివి రాకుండా నివారిం చాలి అంటే సర్వికల్ వాక్సినేషన్ తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఆ వయసులో వేయించుకోలేనప్పుడు 46 సంవత్సరాల లోపు ఎప్పుడైనా సర్వికల్ వాక్సినేషన్ వేయించుకోవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యా జి.విజయా నంద్ కుమార్ బాబు, ఆచార్య అందే ప్రసాద్, డైరెక్టర్ డా కే వి ఎల్ శ్రీకన్య రావు, ఎస్ .జ్యోతి రెడ్డి రోటరీ క్లబ్, మహిళా విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నాయకులతో సన్నాహక సమావేశం

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ఈ నెల 28, 29, 30 తేదీల్లో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా కార్యక్రమం విజయ వంతం చేయడం కోసం దగదర్తి మండలం, దగదర్తి గ్రామంలో మండల పరిధిలోని గ్రామ నాయకులతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ ఇంఛార్జి మాలేపాటి సుబ్బానాయుడులు సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొడ్డపనేని రాజా నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు హనుమంత రావు, చేజర్ల ఇబ్రీన్, తడకలూరి శ్రీ హరి, కమ్మ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నెల్లూరు - తడ మీదుగా చెన్నై..
నెల్లూరు - తిరుపతి మార్గాల్లో నూతన ట్రైన్స్ ఏర్పాటుచేయండి
దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు వినతి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: నెల్లూరు, ప్రధాన రైల్వే స్టేషన్‌కు విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ కి ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలో పునర్విభజన కారణంగా ఏర్పడిన తిరుపతి జిల్లా పరిధిలోని నెల్లూరు నుండి తడ మీదుగా మద్రాస్ వరకు నెల్లూరు నుండి తిరుపతి వరకు ఉదయం 7 గంటలకు నూతన ట్రైన్స్ ప్రవేశపెట్టాలని, ప్రభుత్వ ప్రభుత్వేతర అధికారులు ఉద్యోగులు ఆ టైమింగ్స్ లో ట్రైన్స్ లేని కారణంగా లేక అనేక ఇబ్బందులుకు గురవుతున్నారనే విషయాన్ని తెలియజేస్తూ విజ్ఞాపన పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవి రెడ్డి రమణారెడ్డి, పలు ఉద్యోగ సంఘ నాయకులు, అధికారులు, ఉద్యోగులు అందిం చారు. దక్షిణ మధ్య రైల్వే జి.యం అరుణ్ కుమార్ ఉదయం 7 గంటలు లోపు తిరుపతి వైపు తడ వైపు ట్రైన్స్ లేక పడుతున్న ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో స్పందించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం విజయవాడ సీవేంద్రమోహన్, రైల్వే స్టేషన్ సూపర్డెంట్ కుమార్, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు సతీష్ రెడ్డి సిటీ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

కావలి సభను జయప్రదం చేయండి: టీడీపీ

విశాలాంధ్ర- బిట్రగుంట: ఈనెలలో నెల్లూరు జిల్లాలో నిర్వహించ తలపెట్టిన టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను జయప్ర దం చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర గురువారం బిట్రగుంటలో ఆపార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ముఖ్యంగా కావలిలో నిర్వహించ నున్న సభకు భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలను అభిమానులను తరలించేం దుకు మండలాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకో వాలన్నారు. అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు హద్దులు దాటిపోయాయని , దుర్మార్గులు దోపిడీ దారులతో రాష్ట్రం రావణకాష్టంగా మారిందన్నారు. హింసాత్మక రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ బీహార్లను మించిపోయిందని ఆడవారిపై అత్యా చారాలలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానానికి వెళ్లిందని కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటు లో వ్యాఖ్యానించిన విషయం గుర్తుచేశారు. చంద్రబాబు సభను విజయవంతం చేసేందుకు మండలాల వారీగా ఇన్చార్జిలను నియమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాలెపాటి సుబ్బా నాయుడు, బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలెపాటి నాగేశ్వరరావు , సన్నాహక కమిటీ ఇన్చార్జులు పమిడిరవికుమార్ చౌదరి, దగదర్తి బొమ్మిసురేంద్ర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్ కాస్ట్ కు ప్రకాశం కృతజ్ఞతలు

విశాలాంధ్ర-నెల్లూరు: ప్రముఖ నెల్ కాస్ట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ పి సుదర్శన్ రెడ్డి ని జ్ఞాపికతో సత్కరి స్తున్న కందుకూరు ప్రకాశం ఇంజ నీరింగ్ కాలేజి ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు మీరా షరీఫ్, ఎస్.ఎం. రూప, ఆరీఫ్ తో పాటు ఎంబిఏ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్. ఎస్.కే. దస్తగిరి. నెల్ కాస్ట్ పరిశ్ర మను రెండవ సంవత్సరం విద్యార్థులు బుధవారం సందర్శన సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ అనుమ తి ఇవ్వడమే కాకుండా ప్రతిభా వంతులతో పరిశ్రమలో పలు యంత్రాల పని తీరును విద్యార్థు లకు ఆసక్తి కరంగా వివరింప చేశారు. ఆ విధానానికి కృతజ్ఞతగా విద్యార్థుల కోరిక మేరకు అధ్యాపకుల మెమొంటో బహుక రించారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్.శశి కుమార్, ప్లాంట్ మేనేజర్ ఎం.శ్రీనివాస మూర్తి లకు విద్యార్థులు అధ్యాపకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారని కరస్పాండెంట్ కంచర్ల రామ య్య గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

భారీ వాహనంతో ట్రాఫిక్ కు అంతరాయం

విశాలాంధ్ర -కోవూరు: బొంబాయి రోడ్డు నుండి హైవే కి వెళ్లేందుకు మూడు భారీ వాహనాలు కోవూరు, ఇనమడుగు వద్ద మినీ బైపాస్ లోకి భారీ వాహనాలు రాకతో ట్రాఫిక్ కు అంత రాయం ఏర్పడింది. దీంతో సమయానికి నడవ వలసిన వాహనాలు ఆలస్యం గా నడిచాయి. ప్రయాణికులు ఇక్కట్లకు గురయ్యారు. పైగా ఈ వాహనానికి 60 టైర్లు ఉన్నాయి. రోడ్డు పైన ఉన్న విద్యుత్ వైర్లను సిబ్బంది కర్రతో తొలగిస్తుండగా ఈ భారీ వాహనం వెళ్లాల్సి వచ్చింది. బహుశా శ్రీహరి కోటకు షార్ కేంద్రానికి వెళుతున్నట్లు సమాచారం.

జడ్‌పి కార్యాలయంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: జిల్లా ప్రజా పరిషత్ కార్యాల యంలో సీఈఓ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బందికి ముందు క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందు ప్రీ క్రిస్మస్ వేడుకలను కార్యాలయ సిబ్బందితో కలిసి ఈరోజు కార్యాలయం జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సంతోషా లతో హాయిగా జీవితం గడపాలని ఆ దేవుని కోరుకుంటూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ని కలిసిన పేర్నాటి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: చిత్తూరులో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానంద రెడ్డి ని వారి నివాసంలో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురించి తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి చర్చించారు. ఉమ్మడి మూడు జిల్లాల పరిధిలో ఆర్టీసీలో పనిచేస్తున్న పట్టభద్రులతో జిల్లాల వారీగా ఆత్మీయ సమావే శాలు ఏర్పాటు చేయాలని ఎంసీ విజయానంద రెడ్డి ని ఎమ్మెల్సీ అభ్యర్థి కోరగా త్వరలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్లో పట్టభద్రుల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటుచేస్తామని పేర్నాటి శ్యామ్ ప్రసాద్ కి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానంద రెడ్డి హామీ ఇచ్చారు.

నేడు ఉచిత దంత..కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం 10 గంటలకు కిరణ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దంత, కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ కోఆర్డినేటర్ షేక్ హుమాయున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో దంత చైతన్యం తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా ఉచిత దంత వైద్య శిబిరాలు నిర్వహించి దంత వైద్య ప్రముఖులచే అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని ఇందులో భాగంగానే రాపూరులో కూడా దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపం వద్ద ఉన్న స్మైల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి చెందిన దంత వైద్య నిపుణులు, సర్జన్ ఈకార్యక్రమంలో పాల్గొని దంతాలపై అవగాహన, దంతాల సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై సూచనలు సలహా లు ఇస్తామన్నారు. అగర్వాల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని ఈ శిబిరం లో కంటి వైద్య నిపుణులు పాల్గొని కంటి సమస్యలు, కంటిలో ఏర్పడే శు క్లాలు తదితర కంటి సమస్యలపై ఉచితంగా పరీక్షలు నిర్వహించి శు క్లాలను తొలగించేందుకు ఆరోగ్యశ్రీ ద్వారా శుక్లాలను తొలగించే ఆపరేషన్లు చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కార్డు ద్వారా ఉద్యోగులకు, పెన్షన్ దారులకు నగదు రహిత దంత వైద్యం అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రాపూరు మండలం తో పాటు సమీప మండలాల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పారిశుధ్యం పై స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబో లు రాజశేఖర్ రెడ్డి విగ్రహం సమీపంలో గత కొద్ది రోజు లుగా పారిశుధ్యం పేరుకు పోయి దుర్గంధం వెద జల్లు తోందని స్థానికులు ఫిర్యాదు లు ఆరోపణలు చేయడంతో ఈఓఆర్డి రమణయ్య, పంచాయతీ సెక్రెటరీ వెంకటరమణ స్పందించి వెంటనే తమ సిబ్బందితో పేరుకుపోయిన చెత్తను తొలగిం చారు. దీంతో అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే స్పందించి సమస్యను పరిష్కరించిన అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం జన సంచారం ఉండే రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ప్రతి రోజు చెత్తను తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా పంచాయతీ వ్యాప్తంగా అధికారులు ప్రజా సమస్యలను పరిష్కారుస్తున్న నేపథ్యంలో స్థానికులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

రైల్వే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం..
సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

విశాలాంధ్ర- బిట్రగుంట: సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని బిట్రగుంట అతి ప్రాముఖ్యమైన రైల్వే స్టేషన్ అని, బిట్రగుంట రైల్వే సమస్యలన్నీ పరిష్కరిస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. బిట్రగుంట పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కలిసిన బిట్రగుంట రైల్వే సమస్యల మీద బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, షేక్ నురుద్దీన్, జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, జనరల్ మేనేజర్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ ఆయన మాట్లాడుతూ కరోనా ముందు ఆగేరైళ్లను యధావిధిగా కొనసాగించాలని బిట్రగుంటలో హాల్టింగ్ కల్పించాలని ఇంటర్సిటీ, జనశతాబ్ది వంటి ఎక్స్ప్రెస్ ట్రైన్ లను బిట్రగుంటలో హాల్ట్ ఇవ్వాలని, బిట్రగుంట లో ఉన్నటువంటి విశాలమైన రైల్వే ఆస్తులను సద్వినియోగం చేసుకోవాలని వినతిపత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్ షేక్ అహ్మద్ భాషా, గాంధీ, డాక్టర్ చంద్రశేఖర్, అహ్మద్ హుస్సేన్, రఫీ, నవీద్, భాగ్యరాజ్, పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై సానుకూలంగా స్పందించండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బిట్రగుంట: లిటిల్ ఇంగ్లాండ్ గా పేరు గాంచిన బిట్రగుంట రైల్వే అభి వృద్ధికి సానుకూలంగా స్పందిం చాలని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నుకోరారు. ఆంగ్లేయుల పాలన నుండి బిట్రగుంట రైల్వే పరంగా ఒక వెలుగు వెలిగిందని నేడు వేల ఎకరాల రైల్వే భూములు అనేక వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని ఈ ప్రాంత అభివృద్ధి పట్ల అధికారులు సాను కూలంగా స్పందించాలన్నారు. గతంలో బిట్రగుంటలో నిలుస్తున్న రైళ్ల పునరుద్ధరణ రైల్వే గేటు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కావలిలో యశ్వంతపూర్ శబరి ఎక్స్ప్రెస్ ల నిలుపుదల కావలి రైల్వే స్టేషన్ లో లిఫ్ట్ లేదా అండర్పాస్ నిర్మాణం విషయాలను జీఎం దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే అభ్యర్ధనపై జీఎంసానుకూలంగా స్పందించారని బిట్రగుంట ప్రాంత అభివృద్ధికి సహకరిస్తాన న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు పెంచలయ్య మేకల శ్రీనివాసులు జెడ్పిటిసి కీర్తన ఎంపీపీ మేకల సుజాత రైల్వే కార్మిక సంఘం నాయకుడు శేఖర్ ఎంపీటీసీ సుందరరాజు పాల్గొన్నారు.

అట్టహాసంగా నెల్లూరు నగరపాలక సంస్థలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలకసంస్థ లో ముందస్తు క్రిస్మస్ వేడుక లను గురువారం అత్యంత వేడుకగా నిర్వహిం చారు. ఈ వేడుకలకు మేయర్ స్రవంతి జయవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యాలయ ప్రాంగణంలో దేదీప్యమైన విద్యుత్ కాంతుల నడుమ క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జననం కళాఖండాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా క్రీస్తు జననానికి సంబంధించిన ముఖ్య ఘట్టాలను వివరిస్తూ సంగీత వాయిద్యాల నడుమ క్రీస్తు గానంను కార్యాలయ సిబ్బంది ఆలపించారు. అనంతరం ఆనందో త్సాహాల నడుమ కేక్ కట్ చేసి సిబ్బందికి పంచి పెట్టారు. ప్రీ క్రిస్మస్ వేడుకలను ద్దేశించి మేయర్ మాట్లాడుతూ ఇటీవల రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఏ.సి.సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నామని, అదేవిధంగా నగరపాలక సంస్థలో కూడా ప్రతి ఏటా ప్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ సిబ్బందికి, నగర ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ డి.హరిత, కార్పొరేటర్లు యాకసిరి వాసంతి, చేజెర్ల మహేష్, కో-ఆప్షన్ సభ్యులు మోబీనా, నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటంరెడ్డి త్వరగా ప్రజా క్షేత్రంలోకి రావాలని ప్రార్ధనలు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: అభిమానులు, తమ్ముళ్లు అభిమానంతో త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి వస్తానని టిడిపి సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయ న కోలుకోవాలని టిడిపి ఎస్‌సి సెల్ నేత అరవ కిషోర్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడు కలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి చేతులమీదుగా కేక్ కట్ చేసి ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేశారు. త్వరలోనే కోటంరెడ్డి ప్రజల మధ్యకు వస్తారని అరవ కిషోర్ ఆకాంక్షిం చారు.అనంతరం కోటంరెడ్డి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాక్షలు తెలిపారు.

బిట్రగుంట రైల్వేస్టేషన్ లో రైల్వే జనరల్ మేనేజర్ విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర బిట్రగుంట: బోగోలు మండలం బిట్రగుంట రైల్వే స్టేషన్ లో గురువారం దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ విస్తృత తనిఖీలు నిర్వహిం చారు. ప్రతిసం వత్స రం నిర్వహిం చే అంతర్గత సాధారణ తనిఖీలలో భాగంగా బిట్రగుంటకు వచ్చిన ఆయన రన్నింగ్ రూమ్ పరిశీలన అనంతరం సిఅండ్‌డబ్ల్యు డిపోలో కంప్రెషర్ యూనిట్ ప్రారంభిం చారు. క్రూబుకింగ్ కార్యాలయం ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భం గా రైల్వే అభివృద్ధి కమిటీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆయనను కలిసి కరోనా సమయంలో బిట్రగుంట రైల్వే స్టేషన్ లో నిలుపదల ఎత్తివేసిన రైళ్ల పునరుద్ధరణకు వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం వారు ఆయనను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. అయితే 15 ఎకరాల స్వీశాల రైల్వే భూములు కలిగిన బిట్రగుంట రైల్వే అభివృద్ధికి జీఎం ఎలాంటి హామీలు ఇవ్వకపోవడంపట్ల ఆ ప్రాంతవాసులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ తనిఖీలలో ఎస్‌డిజిఎం అరవింద్ మాల్కోడే, ఏజీఎం అమిత్ గోయల్, డిఆర్ఎం శివేంద్ర , మోహన్ ఏడిఆర్ఎం శ్రీనివాసరావ్ అన్ని రైల్వేశాఖల అధికారులు భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రబలుతున్న కోవిడ్ బి.ఎఫ్ 7 వేరియంట్ కి చెందిన మూడు కేసులు మన దేశంలో నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య జిల్లాలోని వైద్యాధికారులకు గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 37 పట్టణ ఆరోగ్య కేంద్రాలకు 50 చొప్పున కరోనా రాపిడ్ కిట్లను పంపిణీ చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ ప్రతిరోజు ముగ్గురికి తప్పనిసరిగా కరోనా నిర్ధారణ పరీక్షలు జరిపిం చాలన్నారు. ప్రజలు భయాందోళనకు గురికాకుండా తప్పనిసరిగా ప్రతి ఒక్కరు మాస్కు ధరించవలెను. సామాజిక దూరం పాటిస్తూ, శానిటైజర్తోచేతులుశుభ్రపరచుకోవాలన్నారుడబల్ లేయర్ మాస్క్ ధరించాలని, తరచూ చేతులు శుభ్రం చేసుకో వాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండా లన్నారు. అనుమానిత వ్యక్తులు వెంటనే కరోనా నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.

నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్స్‌లో గుర్తించిన 82 నగరాలు 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్‌ల పరిధిలో చేర్చలేదా?: వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: పార్లమెంట్ లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ ఎన్‌సిఏపీ కింద గుర్తించబడిన 82 నగరాలు 15వ ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్‌ల పరిధిలోకి చేర్చబడలేదా? అలా అయితే, వాటి వివరాలు, రాష్ట్రాల వారీగా దీని కోసం 3,000 కోట్లు కేటాయించారా? ఇప్పటికే దాదాపు 600 కోట్లు ఖర్చు చేశారని, అలా అయితే, ఆంధ్రప్రదేశ్‌లో గుర్తించబడిన నగరాలకు కేటాయించిన నిధుల వివరాలు, ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం వివరాలు ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి తెలుపమని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. స్పందించిన కేంద్రమంత్రి అశ్వినీ కుమార్ చౌబే , 15వ ఆర్థిక సంఘం ద్వారా సిఫార్సు చేయబడిన ఎయిర్ క్వాలిటీ పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కింద కవర్ చేయని నాన్-ఎటైన్మెంట్ సిటీలు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ ఎన్‌సిఏపీ కింద, పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ నిధులతో చేర్చబడ్డాయి. దేశంలోని మొత్తం 82కు గాను, ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి మొత్తం 11 సిటీలు (అనంతపురం, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, రాజమండ్రి, శ్రీకాకుళం, విజయనగరం) ఉన్నాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ ఎన్‌సిఏపీ కింద 2021-22 నుండి 2025-26 వరకు 82 నగరాలకు రూ.2,700 కోట్లు సంబంధిత నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు చర్యలు తీసు కునేందుకు కేటాయించబడ్డాయి. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ ఎన్‌సిఏపీ కింద ఇప్పటి వరకు (15 డిసెంబర్, 2022 వరకు) 82 నగరాలకు రూ.740 కోట్లు విడుదల చేయబడింది. 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్ కింద ఆంధ్రప్రదేశ్ నగరాలకు కేటాయించిన నిధుల వివరాలు ,ఖర్చు చేసినవి ఇలా ఉన్నాయని తెలిపారు. మొత్తం 13 నగరాలకు గాను కేటాయించిన నిధుల మొత్తం : 241.86 కోట్లు, ఏపీపీసీబి ద్వారా వినియోగించబడిన ఫండ్ మొత్తం 4.08 కోట్లు, సిటీ యాక్షన్ ప్లాన్ అమలుకు నగరాలకు బదిలీ చేయబడ్డ నిధుల మొత్తం : 232.36 కోట్లు అని తెలిపారు.